పిహెచ్‌సిలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - రాజానగరం

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఎన్.వసుంధర బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో టిబి రోగుల గుర్తుపు కార్డులు, కుష్ఠి వ్యాధి రోగుల ల్యాబ్ రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో ఆమె మాట్లాడారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం టిబి బాధితునికి వైద్య సేవలందించారు. ఈ తనిఖీల్లో ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

టిబి బాధితుడిని పరీక్షిస్తున్న డాక్టర్ వసుంధర

శిథిలావస్థలో భవనాలు

- కొనసాగుతున్న వ్యాపారాలు
- నామమాత్రపు మరమ్మతులతో సరి
- అధికారుల నోటీసులూ బేఖాతర్

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం ప్రతినిధి

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు శిథిలావస్థకు చేరిన భవనాల డొల్ల తనాన్ని దర్పణం పడుతున్నాయి. గత ఏడాది వర్షాలకు నల్లమందు సందులో ఓ బంగారు దుకాణం పై కప్పుపూర్తిగా కూలిపోయింది. పాత భవనం కావటంతో వర్షాలకు నానిపోయింది. ఆ సమయంలో భవనం కింద ఎవరూ లేకపోవటంతో ప్రమాదం తప్పింది. అదేవిధంగా వంకాయల వారి వీధిలో రెండంతస్తుల భవనం కుప్ప కూలింది. ఇంట్లో ఉన్న వారంతా బయటకు పరుగులు తీయటంతో ప్రమాదం తప్పింది. పప్పులవారి వీధి, రంధివారి వీధిలో ఇలాంటి సంఘటనలు జరిగాయి. రెండేళ్ల క్రితం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 13 భవనాలను ఖాళీ చేయించారు. రాజకీయ ఒత్తిళ్లతో అధికారులు వెనక్కి తగ్గడంతో మళ్లీ యథావిధిగా వాటిలోనే వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే అక్కడికి కనీసం అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

శిథిల భవనాల యజమానులకు నోటీసులు

నగర పాలక సంస్థ ప్రణాళికా విభాగం ఆధ్వర్యంలో 240 గృహాలు శిథిలావస్థలో ఉన్నట్లు గుర్తించాం. 160కి పైగా భవన యజమానులకు నోటీసులు జారీ చేశాం. అత్యధిక మంది యజమానులు ఇతర ప్రాంతాల్లో స్థిరపడినట్లు తెలుస్తోంది. వారికీ సమాచారం ఇవ్వనున్నాం. శిథిల భవనాలను యజమానులే స్వయంగా కూల్చేయాలి. లేనిపక్షంలో టౌన్ ప్లానింగ్ విభాగం కార్యచరణ చేపట్టనుంది.

-సత్యనారాయణ, సిపి, మున్సిపల్ కార్పొరేషన్, రాజమహేంద్రవరం

వాణిజ్య కేంద్రాలుగా శిథిల భవనాలు

మెయిన్ రోడ్డు, కోటగుమ్మం, నల్లమందు సందు, గంటాలమ్మ గుడి వీధి, గోదావరి గట్టు దిగువన తాడితోట, దానవాయిపేట, ప్రకాశం నగర్ వంటి ప్రాంతాల్లో ఈ తరహా భవనాలు అధికంగా ఉన్నాయి. ఐదేళ్ల క్రితం పాత భవనం కూలిన ఘటనలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. నగరంలో పురాతన భవనాలు శిథిలావస్థకు చేరాయి. వీటిలో కొన్ని కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో వర్షాలకు పాత భవనాలు నేలమట్టం అయ్యే ప్రమాదం పొంచి ఉంది. పాత భవనాల యజమానులకు నోటీసులిచ్చి నేలమట్టం చేయాల్సిన బాధ్యత కార్పొరేషన్ అధికారులపై ఉంది. అయితే అధికార యంత్రాంగం కేవలం నోటీసులు జారీ చేసి మమ అనిపిస్తున్నారు.

నామమాత్రపు మరమ్మతులతో సరి

మెయిన్ రోడ్డు చుట్టు ప్రక్కల ఒక కిలోమీటర్ దూరం వరకూ సుమారు వెయ్యికిపైగా దుకాణాలు ఉన్నాయి. ఉభయ గోదావరి జిల్లాలకు ప్రధాన వాణిజ్య కేంద్రమైన రాజమహేంద్రవరం నిత్యం రద్దీగా ఉంటుంది. రోజుకు రూ.10 కోట్లకుపైగా బంగారం విక్రయాలు జరుగుతుంటాయి. వస్త్రాలు, ఇతర వాణిజ్య దుకాణాలు కలిపి మరో రూ.15 కోట్ల వరకూ వ్యాపారం ఉంటుంది. ముంబయి, గుజరాత్‌కు చెందిన వ్యాపారులు ఇక్కడే స్థిరపడిపోయారు. అప్పట్లో అద్దెకు తీసుకున్న భవనాలు ఇప్పుడు శిథిలావస్థకు చేరుకున్నాయి. అయినా వ్యాపార కార్యకలాపాలు నిమిత్తం ఖాళీ చేసేందుకు ఇష్టపడటంలేదు. భవన యజమానులు కూడా అద్దె వస్తుందనే భావనతో చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. ఎక్కడైనా భవనాలకు పగుళ్లు వస్తుంటే చిన్న చిన్న మరమ్మతులు చేసి వదిలేస్తున్నారు. దీంతో అవి ప్రమాదకరంగా మారుతున్నాయి. మిగిలిన వాటిల్లో యజమానులు ఇతర దేశాల్లో ఉండటతో అయోమయ పరిస్థితి నెలకొంది.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎంఎల్ఎలు

యువతకు ఉపాధి అవకాశాలు

టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవ సభలో మంత్రులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లతో యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరులోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్ కేంద్రాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్ కేంద్రాలు సిఎం చంద్రబాబు మానస పుత్రిక అని అన్నారు. ఈ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి, కొత్త ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. గోదావరి జిల్లాలు వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగంలో ముందంజలో నిలుస్తాయని అన్నారు. సాంకేతికత–యువత కలయికతో చిన్న ఆవిష్కరణలు పెద్ద పరిశ్రమలుగా ఎదగడానికి దోహదం చేస్తాయన్నారు. రాష్ట్రంలో ప్రతి యువకుడికి ఉద్యోగం లేదా వ్యాపారం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత పాలనలో పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోతే, సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వాటిని తిరిగి రప్పిస్తున్నారని అన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చే యువతకు ప్రభుత్వం పరిశ్రమల సహకారంతో ప్రత్యేక శిక్షణ అందిస్తుందని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ గోదావరి జిల్లాలకు పారిశ్రామిక బాటలు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతలోని ప్రతిభకు సాంకేతిక సహకారం లభిస్తుందని అన్నారు. చిన్న స్థాయి ఆవిష్కరణలు పెద్ద స్థాయి పరిశ్రమలుగా ఎదగడానికి ఈ కేంద్రం పునాది వేస్తుందని తెలిపారు. 'రాబోయే తరానికి దిక్సూచి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అని ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, ఎంఎల్‌సిలు సోము వీర్రాజు, కర్రి పద్మశ్రీ, ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాసు, కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు, గ్రీన్ కోర్ ఛైర్మన్ జి.రాంబాబు, నన్నయ యూనివర్సిటీ విసి వి.ప్రసన్న, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ కెవివి.సత్యనారాయణరాజు (చైతన్యరాజు), ఆదిత్య యూనివర్సిటీ ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, గెయిల్ ప్రతినిధి కెవిఆర్.రావు, ఒఎన్‌జిసి ప్రతినిధి కెవికె.రాజు, తాడేపల్లిగూడెం ఎన్ఐటి ప్రతినిధి రవికిరణ్‌శాస్త్రి, వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ ప్రతినిధి శ్రీరామ్, జిల్లా పరిశ్రమల అధికారి వనిధర్ రామన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదగంటికలు మోగిస్తున్న గోదావరి

భద్రాచలం వద్ద 2వ ప్రమాద హెచ్చరిక
కాటన్ బ్యారేజీ వద్దా పెరుగుతున్న నీటిమట్టం

ప్రజాశక్తి -కొవ్వూరు, రాజమహేంద్రవరం రూరల్

గోదావరి వరద ప్రమాదగంటికలు మోగిస్తుంది. ఇప్పటికే భద్రాచలం వద్ద ఉగ్రరూపం దాల్చింది. రెండో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకుంది. ప్రస్తుతం అక్కడ 48.10 అడుగుల నీటిమట్టం నమోదైంది. ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ వద్ద క్రమంగా వరద పెరుగుతోంది. గురువారం ఉదయానికి ఇక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి నీరు చేరే అవకాశం ఉందని గోదావరి హెడ్ వర్క్స్ ఇంజినీర్ శ్రీనివాస్ తెలిపారు. గరిష్టంగా 12 లక్షల క్యూసెక్కుల వరద ఆనకట్టకు చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగువన కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి 10.93 లక్షల క్యూసెక్కులను దిగువకు విడిచిపెట్టడంతో భద్రాచలం వద్ద ఇన్‌ఫ్లో పెరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతంలో నీటిమట్టాలు కాస్త నెమ్మదించడంతో వరద తీవ్రత భారీగా పెరిగే అవకాశాలు తక్కువగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద మరో రెండు రోజులపాటు వరద ఉధృతి కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం కాటన్ బ్యారేజీ వద్ద 10.80 అడుగుల నీటిమట్టం నమోదైంది. బ్యారేజీకి చెందిన 175 గేట్లను పైకిలేపి 8,53,2344 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. సాగు, తాగునీటి అవసరాల నిమిత్తం 4,800 క్యూసెక్కుల నీటిని తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా కాలువలకు విడుదల చేస్తున్నారు.

కొవ్వూరు గోష్పాద క్షేత్రం సానఘట్టం పూర్తిగా నీట మునిగింది. అక్కడ స్నాన ఘట్టాలను వరద ముంచెత్తింది. ఆర్‌డిఒ రాణి సుస్మిత గోష్పాదక్షేత్రంలో వరద ఉధృతిని పరిశీలించారు. వరద తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో నదిలో ఎవరూ దిగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్, ఇతర అధికారులు ఉన్నారు.

గోష్పాద క్షేత్రంలో వరద ఉధృతిని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ రాణిసుస్మిత

ఎన్నిక పత్రాలను చూపుతున్న నూతన కార్యవర్గం

గణాంక ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా జోడాల

ప్రజాశక్తి - గోపాలపురం

జిల్లా అర్థ గణాంక ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా జోడాల వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో సంఘ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలో జిల్లా అధ్యక్షునిగా గోపాలపురం ఎఎస్‌ఒగా పని చేస్తున్న జోడాల వెంకటేశ్వరరావు అధ్యక్షునిగా సెక్రటరీగా డి.భగవాన్ దాస్, ఉపాధ్యక్షుడిగా కె.ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా బి.నీలిమ, ట్రెజరర్‌గా జి.అనిల్ ప్రసన్నకుమార్ ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గానికి సంయుక్త సంచాలకులు ఎల్.అప్పలకొండ, ఉపగణాంక అధికారులు సూర్యనారాయణ, విజయ్‌కుమార్, శ్యాం ప్రసాద్, జయభారతి, హరికృష్ణ అభినందనలు తెలిపారు.

గంబూషియా చేపల విడుదల

ప్రజాశక్తి - గోకవరం

గోకవరంలో నీటి నిల్వలు ఉన్న వివిధ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గంబూషియా చేపలను ఎంపిడిఒ ఎం.గోవింద్ బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ దోమల లార్వ పెరగకుండా గంబూషియా చేపలు నిరోధిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్‌లు పవన్, శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ దోమల నివారణా దినోత్సవం

జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రపంచ దోమల నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

రాజమహేంద్రవరం రూరల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, జిల్లా మలేరియా అధికారి ఎ.జ్ఞానశ్రీ, సిబ్బంది సర్ రోనాల్డ్ రాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ జిల్లాలో 3.0 లక్షల గంబూషియా చేపలను చెరువులు, నీటి కుంటలలో వదిలినట్లు తెలిపారు. **గోకవరం** కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ తిరన్, డాక్టర్ నిఖిత ఆధ్వర్యంలో ప్రపంచ దోమల నివారణా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం గోకవరంలో దాసరి తమ్మన్న దొర ఒకేషనల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు, వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కన్వీనర్, జిల్లా కోశాధికారి పి.చిన్ని అధ్యక్షతన ఈ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి.దేవానందం, కరాసు లక్ష్మణరావు, ఎం.నాగేశ్వరరావు, కాసాని వెంకటేశ్వరరావు, గున్నూరు లాజర్, సునాల సూరిబాబు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ దుర్గా మహేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలఉన అందజేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్య సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **నల్లజర్ల** పోతవరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సిరాజ్ ఆధ్వర్యంలో గ్రామంలో దోమల నివారణపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గోకవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న పిఎంపిలు

రోనాల్డ్ రాస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిఎంహెచ్ఒ

సేవారత్న అవార్డులందుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - నల్లజర్ల

విద్యావేత్త, సామాజిక సేవా కార్యకర్త అంబటి శ్రీనివాసరావు 'విశ్వ జనని సేవరత్న అవార్డు'ను అందుకున్నారు. బుధవారం హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో విశ్వ జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సినీ నటుడు మొల్లేటి బాలాజీ చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన అందుకున్నారు. మూడు దశాబ్దాలుగా ఆయన అందిస్తున్న విశిష్ట సేవలకు ఒక గొప్ప గుర్తింపుగా నిలుస్తుందని నిర్వాహకులు కొనియాడారు. 'సేవరత్న అవార్డు' నాకు ఎంతో గౌరవాన్ని తెచ్చిపెట్టిందని శ్రీనివాసరావు అన్నారు. అలాగే అంబేద్కర్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉపాధ్యాయులు బొందల శ్రీనివాసరావు విశ్వజనని సేవారత్న స్పెషల్ జ్యూరీ అవార్డును అందుకున్నారు. సర్పంచ్ పల్లి జ్యోతి, హెచ్ఎం బి.సుమతి, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



అవార్డును అందుకుంటున్న అంబటి శ్రీనివాసరావు

అవార్డును అందుకుంటున్న బొందల శ్రీనివాసరావు

మానేపల్లి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - పెరవలి

సిపిఎం సీనియర్ సభ్యులు మానేపల్లి భాస్కరరావు కుటుంబాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జువ్వల రాంబాబు బుధవారం పరామర్శించారు. కానూరు అగ్రహారంలో మానేపల్లి భాస్కరరావు మంగళవారం మృతి చెందారు. ఈ నేపథ్యంలోనే ఆయన సతీమణి మానేపల్లి కృష్ణవేణి, కుమార్తెలు శేషారత్నం. విజయలక్ష్మి, కుమారులు మానేపల్లి రవిశంకర్, ప్రకాష్‌లను జువ్వల పరామర్శించారు. ఆయన మృతికి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జువ్వల

20 నుంచి డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాలు ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె తెలిపారు. ఈ ఆన్‌లైన్ అడ్మిషన్ల రిజిస్ట్రేషన్ 20వ తేదీ నుంచి 26 వరకూ జరుగుతాయని అన్నారు. స్పెషల్ క్యాటగిరి వెరిఫికేషన్ 25 నుంచి 28 వరకూ ఉంటుందన్నారు. వెబ్ ఆప్షన్స్‌ను 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకూ అవకాశం ఉందన్నారు. సీట్ల కేటాయింపు 31వ తేదీన చేస్తామన్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని వివరించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం ఒసి విద్యార్థులు రూ.400, బిసి విద్యార్థులు రూ.300, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు రూ.200 చెల్లించాల్సివుంటుందన్నారు. కళాశాల హెల్ప్ లైన్ సెంటర్‌లో విద్యార్థులు ఆన్‌లైన్ దరఖాస్తులను పెట్టుకోవచ్చుని, అందుకోసం పదిమంది సభ్యులతో హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసేవారు 10వ తరగతి మార్కుల జాబితా, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, ఇంటర్మీడియట్ టిసి, ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికేట్లు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫోటోలు తీసుకురావాలన్నారు.

నిడదవోలు డిపోపై నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు ఆర్‌టిసి డిపోపై నిర్లక్ష్యం తగదని నిడదవోలు ఆర్‌టిసి డిపో సాధన కమిటీ కన్వీనర్ జువ్వల రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. నరసాపురం, తణుకు డిపోలకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సులను పల్లెవెలుగు బస్సులుగా సేవలందిస్తున్నాయని, అయితే నిడదవోలు డిపో మాత్రం కాలం చెల్లిన డొక్కు బస్సులతో నిర్వాహణ చేయడం సరికాదన్నారు. నిడదవోలు డిపోకు కొత్త బస్సులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంఎల్ఎ, మంత్రి కందుల దుర్గేష్‌ను త్వరలోనే కలిసి కోరనున్నట్లు తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - గోపాలపురం

ఈ నెల 22న మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ సరఫరకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎఇ డి.శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 33/11 కె.వి జగన్నాథపురం సబ్ స్టేషన్ పరిధిలో ట్రీ కటింగ్ వర్క్ నిమిత్తం జగన్నాథపురం, కోమటికుంట కరిచర్లగూడెం, నందిగూడెం, బుచ్చంపేట, రేగులగుంట, సంజీవపురం గ్రామాలకు, పరిశ్రమలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వ్యవసాయ కనెక్షన్లకు ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు, మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు సరఫరా చేస్తామన్నారు.

నిడదవోలులో...

పట్టణంలో గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎన్.నారాయణ అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ రోడ్డు పని నిమిత్తం బస్టాండు, జెండాల వీధి, ఎబిఎస్ టౌన్ హాల్ ఏరియాలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

ప్రజాశక్తి - నిడదవోలు

మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ చిన్న జిలాని, పట్టణ మైనారిటీ విభాగం అధ్యక్షులు షేక్ నాగూర్, నియోజవర్గ ఎస్‌షి విభాగం అధ్యక్షులు కాకి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లకు కోత

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలో పింఛన్లకు కోత పడింది. ఇప్పటి వరకూ వివిధ రకాల పింఛన్లు అందుకుంటున్న లబ్దిదారుల్లో అర్హులా? కాదా? అనే దానిపై ఇటీవల అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో మండల వ్యాప్తంగా 195 మందికి నోటీసులు జారీ చేశారు. దీనిపై పలువురు పింఛన్‌దారులు వారి అర్హతలకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందజేశారు. దీంతో లబ్దిదారులు ఇచ్చిన ఆధారాలను గుర్తించి 16 మందిని ఒఎపి పింఛన్‌కు అర్హులుగా అధికారులు గుర్తించారు. అలాగే వికలాంగ పింఛన్లకు 31 మందిని అర్హులుగా గుర్తించారు. మిగిలిన 148 పింఛన్లను రద్దయ్యాయి. దీనిపై ఎంపిడిఒ ఆర్.శ్రీదేవిని వివరణ కోరగా అర్హులు ఎవరైనా ఉంటే ఈ నెల 25 తేదీలోపు మండల పరిషత్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. అర్హత ఉన్న లబ్దిదారులకు పింఛన్‌ను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు.

వికలాంగత్వం కుదింపు

తనకు 86 శాతం వికలాంగత్వం ఉందని గతంలో అధికారులు నిర్ధారించారు. గత 15 ఏళ్లుగా పింఛన్‌ను తీసుకుంటున్నాను. ప్రస్తుత ప్రభుత్వంలో తన వికలాంగత్వాన్ని అధికారులు 40 శాతం మాత్రమే ఉన్నట్లు నిర్ధారించి పింఛన్‌ను రద్దు చేశారు. దీంతో పింఛన్‌ను రద్దు చేయడం దారుణం. తనకు న్యాయం చేయాలి.

-అయినాల దేవిఅశ్వినిప్రసాద్, వికలాంగుడు, చాగల్లు

ఎలా బతకాలి..?



గతంలో 60 శాతం వికలాంగత్వం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. దీంతో వికలాంగ పింఛన్‌ను ప్రభుత్వం అందించింది. ప్రస్తుతం వైద్యాధికారులు తన వికలాంగత్వాన్ని 40 శాతం లోపు చూపించడం దారుణం. తన తన భర్త కూడా వికలాంగుడే. పింఛన్‌ను నిలుపుదల చేస్తే తాను ఎలా బతకాలి. నాకు న్యాయం చేయాలి.

-మేక వెంకటలక్ష్మి, వికలాంగురాలు, చాగల్లు

కన్నం పడిన పైపులైన్‌కు సైకిల్ ట్యూబ్‌తో కట్టిన వైనం

తాగు నీరు కలుషితం

ప్రజాశక్తి - కడియం

కడియంలో సురక్షితమైన తాగునీరు పంచాయతీ అధికారుల తీరుతో కలుషితం అవుతోంది. స్థానిక శ్రీనగర్ కాలనీలో పైపులైన్ నిర్వహణ లోపంతో తుప్పు పట్టి తాగునీరు లీకవుతోంది. ఆ పైపునకు శాశ్వత మరమ్మతులు చేపట్టాల్సిన పంచాయతీ సిబ్బంది సైకిల్ ట్యూబ్‌ను చుట్టి నీటిని విడుదల చేస్తున్నారు. ఈ పైప్ లైన్ పలుచోట్ల డ్రెయినేజీ వెంబడి ఉంది. వర్షం వచ్చిందంటే ఈ పైప్‌లోకి వర్షపు నీటితోపాటు, డ్రెయినేజీలోని మురుగునీరు వెళ్తుంది. దీంతో తాగునీరు కాస్తా కలుషితం అవుతుంది. ఆ నీటినే ప్రజలు తాగునీటిగా వినియోగిస్తున్నారు. కలుషితం అయిన నీటిని తాగడంతో అనారోగ్యాల భారిన పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పైపునకు శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

కార్టూ'నిజం'

రాష్ట్రంలో రోజుకు 18 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణం

నేరాలు ఘోరాలు

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

మహిళ మెడలో బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేశాడు. వివరాలు ఇవి.. ద్రాక్షారామం గ్రామానికి చెందిన తంగిరాల జయ సంతోషి విష్ణు ప్రియ వెంకటాయపాలెం గ్రామంలో వున్న లిటిల్ రోజ్ స్కూల్ నందు హెచ్ఎంగా పనిచేస్తోంది. ఆమె తన విధులు ముగించుకొని బుధవారం సాయంత్రం తన స్కూటీపై ఇంటికి వెళుతోంది. ఆ సమయంలో ద్రాక్షారామ సబ్ రిజిస్టర్ ఆఫీసు దాటిన తరువాత వెనుక నుంచి ఎవరో గుర్తు తెలియని ఒక వ్యక్తి మోటార్ సైకిల్‌పై వచ్చి ఆమె మెడలో వున్న ఆరు కాసుల బంగారు పుస్తెల తాడుని లాక్కొని వెళ్లిపోయాడు. దీనిపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ద్రాక్షా రామ ఎస్ఐ ఎం.లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామానికి చెందిన రాగిరెడ్డి శ్రీనివాసరావు మంగళవారం రాత్రి నుంచి కనబడం లేదని అతని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఎస్ఐ కె.నరేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాసరావుకు ఇద్దరు కుమారులు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. ఏడాది క్రితం గుండె వ్యాధి నిమిత్తం స్టంట్ వేశారు. మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో రాజమహేంద్రవరం వెళ్లి సరుకులు తీసుకొస్తానని చెప్పి బయటకు వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో అతని అన్న రాగిరెడ్డి ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అతని ఆచూకీ తెలిస్తే 9440796662, 9154875597లకు తెలియ చేయాలని కోరారు.

పేకాడుతున్న ఏడుగురి అరెస్ట్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని గ్రామాలలో బుధవారం పోలీసులు పేకాట శిబిరాలపై విస్తృత దాడులు నిర్వహించారు. ఆత్రేయపురం గ్రామ శివారులో ఎస్ఐ ఎస్.రాము తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి రూ.6,200 స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురి వ్యక్తులపై కేసు నమోదు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రావుల పాలెంలో మరో 8 మంది అరెస్ట్..

రావులపాలెం: మండలంలోని కొమరాజులంకలో పేకాట శిబిరంపై దాడి చేసి బుధవారం ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ కెవి.రమణారెడ్డి తెలిపారు. విశ్వసనీయ సమాచారంతో పేకాట శిబిరంపై సిబ్బందితో దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ 13,500 స్వాధీనం చేసుకుని కేసునమోదు చేశామన్నారు.

గంజాయి కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి - రౌతులపూడి

గంజాయి రవాణా కేసులో పరారీలో ఉన్న రౌతులపూడికి చెందిన గండేపల్లి దుర్గాప్రసాద్‌ను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. రౌతులపూడి శివారు మరిడమ్మ ఆలయం వద్ద అతడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

బస్సు దిగుతుండగా మహిళకు ప్రమాదం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద బస్సు దిగుతున్నప్పుడు జరిగిన ప్రమాదంలో మహిళ కాలు నుజ్జునుజ్జు అయ్యింది. ఈ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలానికి చెందిన రేవాడ రాజేశ్వరి కాంప్లెక్స్ వద్ద తుని బస్సు నుంచి దిగే క్రమంలో ప్రమాదవుశాత్తు పడిపోయింది. ఆమె కాలి పైనుంచి బస్సు చక్రం ఎక్కింది. ఆమె కాలు నుజ్జునుజ్జు అయ్యింది. ప్రమాదం జరిగి గంట గడిచినా అంబులెన్స్ రాకపోవడంతో ఆమె కుమార్తె లబోదిబో మంటూ ఏడ్చింది. స్థానిక సొసైటీ డైరెక్టర్ పాలిశెట్టి సతీష్, కాంప్లెక్స్‌లోని మరో వ్యాపారి చొరవతో ఆసుపత్రికి పంపించారు.

సారాతో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - రౌతులపూడి

రౌతులపూడి గ్రామ శివారు ఏలేరు కాలువ వద్ద సారా తరలిస్తున్న రౌతులపూడికి చెందిన పోలపర్తి వెంకటరమణను బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు రౌతులపూడి ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. అతని వద్ద ఉన్న 60 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

భవన కార్మిక సంఘం మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - జగ్గంపేట

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభ పోస్టర్‌ను టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ బుధవారం ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను సిఎం చంద్రబాబుకు విన్నవించేందుకు పెద్దాపురం పర్యటనలో అవకాశం కల్పించాలని ఆ సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ ఎంఎల్ఎను కోరారు. వెంటనే ఆయన జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలికి ఫోన్ చేసి ఆయనతో చర్చించారు. అనంతరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, రాజ్ కుమార్ మాట్లాడుతూ 2020లో జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను నిలుపుదల చేస్తూ తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, బోరా సత్తిబాబు, కొల్లి సత్తిబాబు, కెంగం దుర్గాప్రసాద్, వైస్ కెంగం బుజ్జి, జనపరెడ్డి రమణ, పైడి యేసు, రామచంద్రపురం సత్తిబాబు, ఈర్ల శ్రీను, నగమళ్ల అన్నవరం పాల్గొన్నారు.

నాయకర్ పేరు పెట్టాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

కాకినాడ జిల్లాకు మల్లాడి సత్యలింగం నాయకర్ పేరు పెట్టాలని అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షుడు వైదాడి నూకరాజు ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. వేలాది ఎకరాలు పేద విద్యార్థుల అభివృద్ధి కోసం దానం చేసిన మహాదాత పేరును కాకినాడ జిల్లాకు పెట్టాలని నూకరాజు కోరారు.

ప్రమాదకరంగా మట్టి గుట్టలు

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం నుంచి దొండపూడి వెళ్లే ఆర్ అండ్ బి రహదారిలో వేసిన మట్టి గుట్టలు ప్రమాదకరంగా మారాయి. 2024 ఫిబ్రవరిలో రూ.2.5 కోట్లతో 8 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు చేపట్టారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో మిగిలిన 4 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. అయితే ఈ ఏడాది జనవరిలో మిగిలిన 4 కిలోమీటర్లు రోడ్డు అధ్వానంగా మారడంతో సుమారు రూ.20 లక్షలతో మరమ్మతు పనులు చేశారు. ఒప్పందం ప్రకారం రోడ్డుకు ఇరువైపులా షోల్డర్ కోసం మట్టి వేయాల్సివుంది. అప్పటినుంచి బిల్లు కాకపోవడంతో

ప్రయాణానికి ఇబ్బందిగా ఉన్న మట్టి గుట్టలు

గుత్తేదారు షోల్డర్స్‌కు మట్టి వేసే పనులు నిలిపివేశారు. దీంతో రోడ్డు ఇరువైపుల అంచులు కోతకు గురవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులు షోల్డర్స్ నిమిత్తం మట్టిని వేయించారు. మట్టి గుట్టలు వేసి 10 రోజులు అయినా మట్టిని సర్దకపోవడంతో రాత్రి సమయాల్లో వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు. మట్టి గుట్టల కారణంగా ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించడానికి వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. దీనిపై అర్ అండ్ బి డిఇని వివరణ కోరగా 4 ు కిలోమీటర్ల వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాల్సివుందన్నారు. ఇప్పటికే ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించామని, బడ్జెట్ కేటాయిస్తే పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఇప్పటికే ఉన్న మట్టుగుట్టలను సర్దించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చిట్టీల పేరుతో రూ.2 కోట్లకు టోకరా..

ప్రజాశక్తి - తాళ్లపూడి

చీట్టీ పేరుతో ప్రజలను మోసగించి భార్యతో సహా పరారైన విషయం బుధవారం వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే... మండలంలోని తిరుగుడు మెట్ట గ్రామంలో బెల్లంకొండ సత్యనారాయణ కిరాణా వ్యాపారం చేసేవాడు. ఆ వ్యాపారంతోపాటు కొంతకాలంగా చిట్టీల వ్యాపారాన్ని ప్రారంభించాడు. అధిక వడ్డీ ఆశ చూపడంతో పలువురు మహిళలు అతని వద్ద చీట్టీలు కట్టారు. కొంతకాలం నమ్మకంగా చీటీ పాడుకున్న వారికి డబ్బును ఇచ్చాడు. అయితే ఇటీవల చిట్టీలు పాడుకున్న వారికి నగదు ఇవ్వకుండా ఏవో మాటలు చెప్పి కాలయాపన చేశాడు. దీంతో చిట్టీని పాడుకున్న వారు అతనని నిలదీశారు. ఈ నేపథ్యంలోనే రెండు రోజుల క్రితం సంబంధిత వ్యక్తి తన భార్యతో సహా కన్పించకుండా పోయాడు. ఇంటికి తాళం

బాధితులతో మాట్లాడుతున్న ఎస్ఐ రామకృష్ణ

వేసి ఉండటంతో బాధితులు లబోదిబోమంటూ ఆ ఇంటిని చుట్టిముట్టారు. దీంతో పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని అతని వివరాలను సేకరించారు. పరారైన సత్యనారాయణకు ఇద్దరు కొడుకులు ఉన్నారని, వారిలో ఒకరు లండన్‌లోనూ, ఒకరు హైదరబాద్‌లోనూ ఉద్యోగాలు చేస్తున్నారని గ్రామస్తులు పోలీసులకు వివరించారు.

తాత్కాలిక ధ్రువపత్రం ఉన్నా చాలు : కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మానసిక వికలాంగత్వం(ఎంఆర్), మానసిక అనారోగ్యం(ఎంఐ) కేటగిరీల కింద తాత్కాలిక వైద్య ధ్రువపత్రం జారీ చేసిన వారికి ఎన్‌టిఆర్ సామాజిక భద్రతా పెన్షన్లు నిలుపుదల కావని, ఎలాంటి నోటీసులు కూడా జారీ చేయబోమని కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. వికలాంగుల పింఛనుపై మెడికల్, డిఆర్‌డిఎ అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం రాత్రి సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొత్తం 4,328 మంది ఈ రెండు కేటగిరీల కింద పెన్షన్లు పొందుతున్నారని తెలిపారు. వారిలో ఇప్పటివరకు 1,402 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, అందులో 477 మందికి నోటీసులు జారీ చేశామన్నారు. ఎంఆర్ కేటగిరీలో 18 ఏళ్ల లోపు వయస్సు కలిగిన 256 మందికి తాత్కాలిక వైద్య ధ్రువపత్రం జారీ చేశారన్నారు. ఎమ్ఐ కేటగిరీలో మొత్తం 1,157 మందిలో 429 మందికి పరీక్షలు జరగగా, అందులో పెన్షన్ నిలిపివేసిన 206 మందిలో 204 మంది 18 ఏళ్ల లోపు వారే అని తెలిపారు. వారికి తాత్కాలిక ధ్రువపత్రం జారీ చేశామని కలెక్టర్ వివరించారు. ఈ తాత్కాలిక ధ్రువ పత్రం ఉన్న ఎవరికీ పెన్షన్లు నిలుపుదల కానని స్పష్టం చేశారు. ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే ఈ నెల 25 లోగా అప్పీల్ చేసుకోవాలన్నారు. మిగిలిన కేటగిరీల్లో నోటీసులు అందుకున్న వారు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అవయవ సంబంధ, వినికిడి లేదా చూపు సమస్యలతో బాధప డుతున్న లబ్ధిదారులు తమ పరిధిలోని మున్సిపల్ కమిషనర్లు లేదా మండల ప్రజా అభివద్ధి అధికారులకు ఆగస్టు 25లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.లక్ష్మి సూర్యప్రభ, డిఆర్‌డిఎ పీడీ ఎన్‌వివిఎస్.మూర్తి, డిసిహెచ్ఎస్ పద్మ, వైద్యులు పాల్గొన్నారు.

నేడు కొవ్వూరు ఎఎంసి పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి,- కొవ్వూరు

కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తావని నూతన ఎఎంసి చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్‌చౌదరి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు చాగల్లు నుంచి కొవ్వూరు పరిమి రామారాయుడు రత్తమ్మ కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మూడు

గంటలకు ప్రమాణ స్వీకరణ ఉత్సవం నిర్వహిస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న కూటమి నాయకులంతా ఈ కార్యక్ర మంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. మంత్రి కందుల దుర్గేష్‌తో పాటు టిడిపి నేత పెండ్యాల అచ్చిబాబు, స్థానిక ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వర రావు జిల్లాలోని పలువురు ఎంఎల్ఎలు పాల్గొంటారని ఆయన తెలిపారు నియోజకవర్గంలో కూటమి నాయకులంతా ఈ కార్యక్రమానికి హాజరై తమ పాలకవర్గాన్ని ఆశీర్వదించాలని శ్రీరామ్ చౌదరి కోరారు.

భీమేశ్వరాలయంలో ఎన్‌ఆర్ఐ పూజలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై వింగ్ గ్లోబల్ కో ఆర్డినేటర్ ఆలూరు సాంబశివరెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో ఆలయంలో భీమేశ్వర స్వామిని, బాలా త్రిపుర సుందరి అమ్మవారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయానికి ఆలయ ఇఒ బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఆయన వెంట ఆవాల లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, సేపేని సురేష్ ఉన్నారు.

జేగురుపాడులో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - కడియం

మండలంలోని జేగురుపాడులో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, ఏరువాక కేంద్రం, మారిటేరు శాస్త్రవేత్తలు డాక్టర్ చల్లా వెంకట నరసింహరావు, డాక్టర్ మానుకొండ శ్రీనివాస్, డాక్టర్ పి.రాధిక, డాక్టర్ ఎన్.వేరోనిక పాల్గొన్నారు. జేగురుపాడు గ్రామంలోని వరి పొలాలను పరిశీలించారు. పాక్షికంగా నీట మునిగిన వరి చేలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. వివిధ రకాలు వరి పంటలకు సంబంధించి వాడాల్సిన పురుగు మందులు, ఎరువులు, నీట మునిగితే పిచికారీ చేయాల్సిన మందులు, తీసుకోవాల్సిన జాగ్రత్త లపై

వరి పొలాన్ని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎడిఎ శ్రీనివాసరెడ్డి, జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ ఎస్.జయరామలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి కె.సూర్యరమేష్, విఎఎలు, విఆర్ఒ, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

పంట బీమా నమోదు గడువు పొడిగింపు

ప్రజాశక్తి - కరప

ఈ ఖరీఫ్‌కు సంబంధించి ప్రధానమంత్రి పసల్ బీమా యోజన కింద రైతుల నమోదు గడువు ప్రభుత్వం పెంచిందని మండల వ్యవసాయ అధికారి సత్య తెలిపారు. ఇంతకు ముందు నిర్ణయించిన తేదీకి బదులుగా, ఆగస్టు 30, 2025 వరకు రైతులు నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించినట్టు తెలిపారు. పంట రుణం (అప్పు) తీసుకున్న రైతులు, తమ సొసైటీ లేదా రుణం పొందిన సంబంధిత బ్యాంక్ ద్వారా బీమా ప్రీమియం చెల్లించే వచ్చునని, ప్రీమియం రేటు ఎకరానికి రూ. 760, హెక్టారుకు రూ. 1,900. పంట రుణం లేని రైతులు కూడా ఈ యోజనలో భాగమవ్వవచ్చని సూచించారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

ప్రజాశక్తి - సీతానగరం

మండలం రాపాక గ్రామ ప్రజలు వినియోగించే రహదారిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. కోనేరు సమీపంలో ప్రధాన రహదా రికి ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ స్తంభం ఏ క్షణంలో నైనా విరిగి పడిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ భూమి నుంచి తక్కువ ఎత్తులో ఉండటంతో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న ఆందోళనను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తు న్నారు. ప్రజల ప్రాణాలకు హాని లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు

ఒరిగిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్‌తో ఉన్న స్తంభం

కోరుతున్నారు.

అవగాహన కల్పిస్తున్న సైబర్ ల్యాబ్ పోలీసులు

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రూరల్ మండలం కాతేరు జడ్‌పి హైస్కూల్‌లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ సదస్సులో సైబర్ ల్యాబ్ పోలీసులు పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని, తక్కువ ఇన్వెస్ట్మెంట్‌తో ఎక్కువ డబ్బులు వస్తాయని, సులువుగా డబ్బులు సంపాదించాలని అత్యాశకు పోయి, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని డబ్బులు పోగొట్టుకుంటున్నారని వివరించారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో అపరిచుతులతో చాటింగ్ చేయవద్దని, ఇతర యాప్‌లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్ల మోసాలకు పాల్పడుతున్నారన్నారు. విద్యార్థులు అనవసర లింక్‌లను, అప్లికేషనులను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలను వివరించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి - పెరవలి

పెరవలి సబ్ స్టేషన్ 33/11 కె వి పరిధిలోని 11కెవి ముక్కామల అగ్రికల్చరల్, ముక్కాముల 24 ఫీడర్స్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎన్.నారాయణ అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌డిఎస్ఎస్ పనుల నిమిత్తం, చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ఉదయం 5 గంటల నుంచి 9 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తామన్నారు.

రోడ్డుపక్కన పేరుకుపోయిన చెత్త

పారిశుధ్య లోపంతో ఇబ్బందులు

ప్రజాశక్తి - సీతానగరం

రాపాక పంచాయతీలోని దళితవాడలో పారిశుధ్య లోపంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ చూసినా చెత్తకుప్పలు, పూడికతో నిండిపోయిన డ్రైయినేజీలు కన్పిస్తున్నాయి. గత రెండేళ్లుగా పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు విమర్శిస్తున్నారు. దళితవాడకు వెళ్లే రోడ్డుపై చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి పారిశుధ్య పనులు చేపట్టాలని కాలనీప్రజలు కోరుతున్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి రాజమహేంద్రవరం
I.P.No.6/2023

మధ్య
కనుబడ్డి సునీత ...పిటీషనర్
మరియు
గెద్ద సతీష్ & 29 అదర్స్ ...రెస్పాండెంట్స్

R9. విరోతి రేవతి D/o.వెంకటరమణ, డోర్.నెం.13-79, పోస్ట్ ఆఫీసు రోడ్, RR పురం, పెందుర్తి, వేపగుంట, విశాఖపట్నం.
R16. జెట్ల సాయి S/o.వరలక్ష్మి డోర్.నెం. 36-28-18, సప్పావారి వీధి, కోటిపల్లి బస్‌స్టాండ్, రాజమహేంద్రవరం.

పై నెంబరు దావా గ్రంథములో **R9, R16**, ప్రతివాదులయిన మీరు, కోర్టు ద్వారా, పోస్టలు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను, కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా కోర్టుకు రానందున మీరు **ది.01-09-2025** ఉదయం **గం॥10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్ష మందు తీర్మాణించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
సత్తి వీర రాఘవ రెడ్డి
సత్తి వీరేంద్ర రెడ్డి
అడ్వకేట్స్
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
ది.20-08-25 సెల్.9346322113

పాస్ పోర్ట్ పడిపోయినది

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం, ఇనగంటివారిపేట గ్రామం డోర్ నెంబర్ 1-52 కాపురస్తురాలు గాడి చినపాప యావన్మందికి తెలియజేస్తున్నది ఏమనగా, నా యొక్క పాస్ పోర్ట్ నెంబర్:**R 2794249, తేది 06-08-2025** న జిరాక్స్ నిమిత్తం ఇనగంటివారిపేట నుండి సీతానగరం వెళుతుండగా మార్గమధ్యంలో పాస్‌పోర్ట్ పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

గాడి చినపాప
W/o అబ్బులు, డోర్ నెం 1-52,
ఇనగంటివారిపేట, ముగ్గుళ్ళ, సీతానగరం మండలం,
తూర్పుగోదావరి జిల్లా,, పిన్ కోడ్: 533287
సెల్ : 9010641369

వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

స్థానిక ఎకెఆర్‌జి స్కూల్‌లో వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం పద్మజ మాట్లాడుతూ 'వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్' అనే కార్యక్రమం ద్వారా పిల్లల్లో వేస్ట్ మేనేజ్‌మెంట్ పట్ల అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మూడవ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థులకు చెందిన సుమారు రెండు టన్నుల వేస్ట్ బుక్స్‌ను ఐటిసి కో-ఆర్డినేటర్ శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ బుక్స్ తెచ్చిన విద్యార్థుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎంపిక చేసి

బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

బహుమతులను అందజేశారు.

IN THE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
I.A.No.408/2025, I.A.No.277/2024 in O.S. No.227/2020

Between:
Nurukurty Veera Venkata Ramana ...Petitioner/Plaintiff
and
Voleti Mallikharjuna Rao (died) & others ...Respondents/Defendants

To: Respondents:
R2: Voleti Sasikala, W/o. (Late) Voleti Mallikharjuna Rao, R/o. D.No.68-8-4/A, Ashok Nagar, Kakinada.
R3: V.S.N.R. Manoja, D/o. (Late) Voleti Mallikharjuna Rao, R/o. D.No.68-8-4/A, Ashok Nagar, Kakinada.
R4: Voleti Rasagna, D/o. (Late) Voleti Mallikharjuna Rao, R/o. D.No.68-8-4/A, Ashok Nagar, Kakinada.

పై నెంబరు పిటిషన్‌లో 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**29-08-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును. **(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**

పప్పు పాపిరెడ్డి
అడ్వకేట్, కాకినాడ, సెల్: 9182605678

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
A.S.S.R.No.2258/2025
I.A. No.614/2025

Between:
Calvary Temple, Hyderabad, rep. by its Founder President **Dr. P.Satish Kumar** and others ...Petitioners
and
The CBCNC, Rep. by its Secretary & others ...Respondents

1) The Trust Association of the convention of the Baptist Churches, rep. by Chairman, **Rev. Dasari Yacob**, S/o. (late) Moses, 59 yrs., Flat No.501, Lingamurthy Central, Vuyyuru Municipality.
2) **Dasari Yacob**, S/o. (late) Moses, 59 yrs., Flat No.501, Lingamurthy Central, Vuyyuru Municipality. (Petitioners)

Please take notice that the Petitioners, has applied for appeal against the decree in I.A. in suit, and the matter was posted for your appearance on **22-08-2025** at 10 am. If you fail to appear before the Hon'ble Court the matter will be decide exparty. (By order of the Court)

PILLI SRINIVAS
N.SANJEEV KUMAR
Advocates
D.No.9-5-3, Elwinpet, Kakinada

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
E.A.No.847/2023 in
E.P.No.57/2019 in
O.S.No.197/2017

Between:
Kovvuri Subbareddy & another ...Petitioners
and
Yadla Surya Prakash and another ...Respondents

To:
R1: Yadla Surya Prakash,
S/o. Apparao, Business, D.No.2-187, Atchutapuratrayam Village, Pedapudi Mandal.

పై నెంబరు E.A.No.847/2023లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**29-08-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

IN THE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
I.A.No.278/2025in
O.S.No.401/2025

Between:-
Kadhiri Saradha **...Plaintiff/ Petitioner**
Kasarapu Durga Rao and another **...Defendants/Respondents**
To. Defendant/Respondent 2
Chodipalli Koteswara Rao, S/o.Jogi Raju, Hindu, Welder, D.No.48-6-21, Goleelapeta, Jagannaickpur, Kakinada, Kakinada Urban Mandal, Kakinada District.

పై నెంబరు దావాలో మరియు పిటిషన్‌లో 2వప్రతివాది/ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు దావాసమన్లు/ నోటీసులు పంపినను, మీరు తీసుకొనకుండాగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.04-09-2025 సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మరియు పిటిషన్ మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వై.భాస్కరరావు
ఎం.మోహనకుమార్
డోర్‌నెం.9-235, గోపికృష్ణ కాలనీ
తూరంగి, కాకినాడ
సెల్.9989154470

ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో కాకినాడ జిల్లా
H.M.O.P.161/2023

గంటా వీరన్న ..పిటీషనర్
మరియు
గంటా వరలక్ష్మి ...రెస్పాండెంట్
టు.
గంటా వరలక్ష్మి W/o.వీరన్న, D/o.అమలగంటి రాయుడు, కొత్తకాలనీ, వెదురుపాక, రాయవరం మండలం, తూ॥గో॥జిల్లా.

పిటిషనర్ తరుపున పబ్లికేషన్

పై నెంబరు కేసులో పిటిషనర్ అయిన గంటా వీరన్న ఆయన బార్య గంటా వరలక్ష్మి, రెస్పాండెంట్ అయిన మీ మీద పై కోర్టులో సెక్షన్ 13(1)(ఐఎ)(ఐబి) హిందూ వివాహ చట్టం ప్రకారం విడాకుల కొరకు కేసు దాఖలు చేసుకొన్నారు. మీరు సదరు కేసు వాయిదాలు హాజరు కాని కారణంగా ఈ పబ్లికేషన్ ఇవ్వడం జరిగింది. పై నెంబరు కేసు **ది.26-08-2025** తేదీ అయి ఉన్నది. కావున **ది. 26-08-2025** తేది **ఉదయం 10.30 ని॥లకు** మీరు గాని మీ తరుపున మీ అడ్వకేటు గాని పై కోర్టు నందు హాజరు కావలెను. లేనిచో మీకు పరోక్షంగా తీర్మాణం చేయుదురు అని ఇందుమూలంగ తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పి.మృత్యుంజయ రావు
అడ్వకేట్, నాగంపేట
పెద్దాపురం, కాకినాడ జిల్లా,
సెల్.9848113611

NOTICE
IN THE HONOURABLE COURT OF THE SPL. JFCM FOR PROH AND EXCISE COURT
OS.No.1085/2024

Between:
Godavarthi Sai Akhil ....Plaintiff
And:
The Service Delivery Coordinator - Field Service Operations (Wireline services), Baker Hughes Singapore Pte. & 2 others .... Defendants
To,
Defendant No.3:
Baker Hughes Singapore Pte rep. by The Service Delivery Coordinator, 276H+4JQ, Kakinada Industrial Area, Kakinada, Andhra Pradesh 533005

Please take notice in the above matter which was filed against you and others for realization of the salary dues. The matter stands posted to **04/09/2025** for your appearance either in person or through your Advocate at **10 A.M.** in the above court. If you fail to appear, the matter will be proceeded ex-parte in your absence.

Jaya Krishna Polubothu,
ADVOCATE, Vizianagaram
Cell: 93464 40716

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
A R B NO. 95 of 2025.

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,
Represented by its Divisional Legal Officer, **KARIMNAGAR** Branch,
V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar. ...Disputant
VERSUS
Pedapudi Nageshwara Rao & Others
1. Pedapudi Nageshwara Rao S/o. Nookalu Age: 55years, Occ: Ch. Loco Insp. Mechanical, SC Railway, Bellampally, R/o. H.no. 2-10-561, Erth Raj Nilayam, Flat No.303, Yathraja Nilayam, Hunter Road, Hanamkonda.
2. Chandan Kumar S/o. Dharmaveer Prasad Age: 31years, Occ: LP (Goods) Electrical Dept. SC Railway, Bellampally, R/o. Vill Abdulhaichak, Po: Sonsa, P.S Rahui, Nalanda, Bihar, India – 803119
5. Chandra Sai Babu S/o. Ch. Joga Rao Age: 55years, Occ: TTI, Commercial Dept, SC Railway, Kazipet, R/o.H.no.H.No.2-23/B, Nandigama Padu Yatapaka, East Godavari, East Godavari, Andhra Pradesh, India - 507134
6. Ishwari Prasad Dehariya S/o. Amarlal Dehariya Age: 51years, Occ: LP (Goods), Electrical, SC Railway, Kazipet, R/o. Durga Nagar, Bharo Gunj, Mahamana Wada, Madhya Pradesh, India - 480661 ... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **28-08-2025** for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
A R B NO. 151 of 2024.

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer, KARIMNAGAR, Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar. ...Disputant
VERSUS
HOSUR JAYARAM & Others
1. HOSUR JAYARAM S/o. Ananda Rao Age: 41years, Occ: Assistant Vice President Baroda Global Shared Services Bank Of Baroda, Hyderabad, R/o. H.no. Flat No. 201, Adithi Hights Azmath Nagar, Kalyanipuri, Uppal, Hydrabad.
3. KONARAGIRI PHANI SURYA LAKSHMI PAVAN KUMAR S/o. Venkateshwara Vara Prasad Babu Age: 38years, Occ: Process Developer, Gen Pact India Pvt. Ltd., Hyderabad, R/o. H.no. 1-46, Chinthalamori, Malikipuram, East Godavari.
4. KARTHIK KRISHNAN S/o. Chandra Sekhar Age: 45years, Occ: Prof. Relevant Technologies, Moulia Ali Secunderabad, R/o. H.no. Flat No. 302, Rukmini Enclave, MJ Colony, Mouli Ali, Secunderabad. ... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **28-08-2025** for your appearance On that day you have to appear in person at **11.00** A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR